నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com





## కర్నూలు | నంద్యాల

బుధవారం | 11 డిసెంబరు 2024 పేజీలు 8


### రద్దీ రోజులలో

# మల్లన్న స్పర్శ దర్శనానికి అవకాశం



- రూ.500 టికెట్‌తో రోజుకు మూడు విడతలలో శ్రీ స్వామివారి స్పర్శ దర్శనం
- టికెట్లు కేవలం ఆన్లైన్లో మాత్రమే..
- శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు
- సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా స్పర్శదర్శనలో పాత విధానాన్ని అమలు చేస్తున్న దేవస్థానం
- స్పర్శదర్శనం కల్పించడం పట్ల భక్తుల హర్షం

# రబీలో ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రబీ సీజన్ లో సాగునీటి కాలువల కింద ఉన్న రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా అభి వృద్ధి సమావేశం అనంతరం జిల్లా నీటిపారు దల సలహా మండలి సమావేశం నిర్వహించా రు. ఈసమావేశంలో రాష్ట్ర న్యాయ, మైనారి టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనములు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిలతో కలిసి సుదీర్ఘ జిల్లా అభివృద్ధి సమీక్ష సమా వేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకు మారి, ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి,

మిగతా 2లో




జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్

### జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా

# సమన్వయంతో పని చేయాలి

- రాష్ట్ర ఆర్థిక శాఖ, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పయ్యావుల కేశవ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రతి నిధులు, అధికారులు సమన్వయం తో పనిచేసి జిల్లా సర్వతోముఖాభి వృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నులు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. మంగ ళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా మంత్రులు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనములు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలతో కలిసి సుదీర్ఘ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



కార్యక్రమానికి హాజరైన అధికారులు

### ఆగని ఎండీయూల

# అక్రమ రేషన్ దందా

- యధాతథంగా వ్యాపారం కొనసాగిస్తున్న రేషన్ వ్యాపారులు
- పట్టించుకోని సివిల్ సప్లై అధికారులు


6లో

### బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో

# ఒక్కో పనికి ఒక్కో రేటు

- కిందిస్థాయి సిబ్బందితే పెత్తనం
- సమయపాలన పాటించని రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది
- సుదూర ప్రాంతాల్లో నివాసం
- తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్న ప్రజలు

7లో




బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వేచి ఉన్న రైతులు

### హాలహార్వి మండల తహాశీల్దార్

# సస్పెండ్

7లో




సూర్య



# రద్దీ రోజులలో మల్లన్న స్పర్శ దర్శనానికి అవకాశం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రతి శని,ఆది,సోమవారాలు, ప్రభుత్వ సెలవు దినాలు మొదలైన రద్దీ రోజులలో కూడా నిర్దిష్ట వేళలలో శ్రీ స్వామివార్ల స్పర్శదర్శనానికి అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు.రద్దీ రోజుల్లో మల్లన్న స్పర్శ దర్శనాన్ని నిలిపివేస్తూ గత కొద్ది రోజుల క్రితమే గత ఈవో జారీ చేసిన ఆదేశాలను ప్రస్తుత నూతన ఈవో శ్రీనివాసరావు రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయుటకు నిర్ణయించారు.ఈ విషయమై గత నెల 7వ తేదీన వైదిక కమిటి సభ్యులు,దేవస్థానం అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారితో చర్చించారు.ఈ సందర్భంగా మంగళవారం ఈవో మాట్లాడుతూ.. సర్వదర్శనం క్యూ లైన్లలోని సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోజుకు మూడు విడతలలో మాత్రమే శ్రీ స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కల్పిస్తామన్నారు. గతంలో వలెనే స్పర్శ దర్శనం టికెట్లను కేవలం ఆన్ లైన్ ద్వారా మాత్రమే పొందవలసి వుంటుందనీ ఆన్ లైన్లో టికెట్ల లభ్యతను బట్టి గంట సమయం ముందు వరకు కూడా ఈ స్పర్శదర్శనం టికెట్లను ఆన్ లైన్ ద్వారా పొందవచ్చు అన్నారు. వీటిని కరెంటు బుకింగ్ ద్వారా పొందే అవకాశం లేదన్నారు.ఉదయం 4:30 నుండి 7:30 వరకు స్వామివారి అలంకార దర్శనం,ఉదయం 7:30 నుండి 9:30 వరకు స్వామివారి స్పర్శ దర్శనం,9:30 నుండి 11:45 వరకు అలంకార దర్శనం,11:45 నుంచి 1:30 స్పర్శ దర్శనం ఉంటుందన్నారు.మధ్యాహ్నం1:30 నుంచి 4 గంటల వరకు అలంకార దర్శనం,4 గంటలకు ఆలయ శుద్ధి కార్యక్రమాల అనంతరం 5:30 నుంచి రాత్రి 8:30 వరకు అలంకార దర్శనం,రాత్రి 8:30 నుండి 10గంటలవరకు స్వామివారి స్పర్శ దర్శనానికి భక్తులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.కాగాఓవైపు సామాన్య భక్తులకు సంతృప్తికరమైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించే విధంగా చర్యలు చేపడుతూ తిరిగి పాత విధానాన్ని అమలు చేస్తూ స్వామి వారి స్పర్శదర్శనం కల్పించటంపట్లభక్తులుహర్షంవ్యక్తం చేస్తున్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:**

గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహసీల్దార్ కె.రమాదేవి అన్నారు. మంగళవారం ముక్కెళ్ల గ్రామలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముక్కెళ్ళ, మారెళ్ళ, పెండేకల్లు, చందోలి, నల్లగుండ్ల గ్రామాలకు చెందిన రైతులు తమ పొలాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కొన్ని సమస్యలను పరిష్కరించకపోతే ఎండార్స్‌మెంట్ ఇస్తామన్నారు. అలాంటి వారు ఆర్డీవో, జిల్లా కలెక్టర్ లేదా కోర్టులకు వెళ్లి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, సర్పంచ్ సలహాదారుడు రామచంద్ర, ఎంపీటీసీ సలహాదారుడు మెకానిక్ మునెప్ప, డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు, మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వో రంగప్ప, రహిమాన్, నాగేంద్ర, ఫారెస్టు బీట్ ఆఫీసర్ లక్ష్మన్న, మాజీ ఎంపీటీసీ మారెళ్ళఈడిగ వెంకటరాముడు, టీడీపీ నాయకుడు బొజ్జన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ కె.రమాదేవి

# రబీలో ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోండి

(మొదటి పేజి తరువాయి)

కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ సాగునీటి కాలువల కింద రబీ సీజన్‌లో ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవాలని రైతులకు సూచించారు. తెలుగుగంగ కింద 84వేల ఎకరాలు, ఎస్‌ఆర్‌బీసీ కింద లక్ష ఎకరాలు, కేసీ కెనాల్ కింద 90వేల ఎకరాలకు ఆరుతడి పంటలకు వారబందీ పద్ధతిలో మార్చి 31వరకు సాగునీటిని ఇచ్చేందుకు నీటిని విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. శ్రీశైలం జలాశయంలో కేవలం 27 టిఎంసీలు మాత్రమే నీరు నిల్వ ఉందని నీటి లభ్యతను బట్టి వరిపంటకు నీటిని విడుదల చేసే వివరాలను వెల్లడిస్తామని మంత్రి తెలిపారు. అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్ మరమ్మతులకు రూ.3కోట్ల ప్రతిపాదనలు గత ప్రభుత్వం విస్మరించి ప్రసుతం రూ.34కోట్లకు చేరిందన్నారు. వంద సంవత్సరాలు చరిత్ర ఉన్న కేసీ కెనాల్ మరమ్మతులను నిర్లక్ష్యం చేశారన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ కుంగినప్పటికీ ఎలాంటి మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేశార న్నారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కేసీ కెనాల్‌కు సంబంధించి స్థిరీకరించిన ఆయకట్టుకు నీటి సరఫరా చేయాలంటే గుండ్రేవుల ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం అన్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తిచేస్తే కేసీ కెనాల్‌కు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు.

# భూ సమస్యల పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సు

**పాములపాడు మేజర్ న్యూస్ :** గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు లను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహ సిల్దార్ సుభద్రమ్మ అన్నారు మంగళవారం మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో నిర్వహించిన సదస్సులో రైతుల నుంచి ఏడు అర్జీలు వచ్చాయన్నారు పొలాలు సర్వే చేయాలంటూ 2 ఆన్ లైన్ 3 పట్టాదారు పాస్ పుస్తకాలు కోసం1 రైతులు ఇచ్చారని వాటన్నిటినీ పరిశీలించి త్వరగా పరిష్కరిస్తా ఎమ్మార్వో తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామస్వామి డిటి పటాన్ బాబు ఆర్ఐ ఖాజాబీ సర్వేర్లు సుప్రియ కరీముల్లా వీఆర్వోలు హుస్సేన్ మక్బూల్, శివన్నా, మూర్తుజా,మద్దిలేటి,సామెలు పాల్గొన్నారు.




# జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్



మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

(మొదటి పేజి తరువాయి)

జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి, గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మన బాధ్యతలను గుర్తుంచుకుని జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్‌లో ఉందని గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈమేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో జిల్లాను అభివృద్ధి చేసేందుకు సమిష్టి కృషి చేయాలన్నారు. సరైన సమయంలో రాష్ట్ర ప్రజలు సరైన నాయకుడిని ఎన్నుకుని కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని ఇచ్చారన్నారు. లక్ష 32వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. అందుబాటులో ఉన్న వనరులతోనే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆగిపోయిన 73 పథకాలను 6వేల కోట్లతో పునరుద్ధరించామన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రజావసరులకు ఉపయోగపడే పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని పరుగుపెట్టే దిశలో పనిచేసి రాష్ట్రాభివృద్ధికి పనిచేయాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి, ఇతర ధాన్యపు పంటలకు కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వమే ఏర్పాటు చేసి మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయడంతో పాటు 48 గంటలలో రైతులకు సంబంధిత మొత్తాలలను అందజేస్తామన్నారు. రైసుమిల్లు ట్రేడర్లతో సమావేశం నిర్వహించి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ చేసే రైతులకు సంబంధిత కంపెనీల ప్రతినిధులను పిలిపించి ఆయిల్ ఫామ్స్ సాగు దిగు బడి లాభాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. శాసనసభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను ప్రత్యేకంగా నమోదు చేసుకుని సాధ్యాసాధ్యాలపై శాసనసభ్యులకు తిరిగి వివరించాల న్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుత ంగా జవాబుదారీ తనంతో పనిచేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్త 65వేల ఎకరాలలో ఉన్న ఫ్రీ హోల్డ్ భూములపై ప్రత్యేక విచారణ చేపట్టాలన్నారు. ఆళ్ళగడ్డ, నంద్యాల పట్టణాల్లో కేసీ కెనాల్ ఆధీనంలో ఉన్న భూముల ఆక్రమణపై కమిటీ ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. రాష్ట్ర రోడ్లు భవనములు, మౌళిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కుంటుపడిందని సంక్షేమం అభివృద్ధి సమానంగా తీసుకుని సమాన స్థాయిలో తీసుకుని పరుగులు పెట్టిస్తున్న నేపథ్యంలో అధికారులు సహకరించాలన్నారు. జాతీయ రహదారులు, రైల్వే, సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణకు ఫారెస్ట్ అధికారులు సహకరించాలన్నారు. శాసనసభ్యులు సూచించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యత క్రమంలో పనులు చేయాలని సూచించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటికి ఇబ్బంది లేకుండా ఇప్పటి నుంచే ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో సీసీ రోడ్లు, గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేసి 50శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమావేశంలో శాసన సభ్యులు సూచించిన సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని విషయాలు చర్చించామని ప్రభుత్వం పనిచేస్తుందన్న నమ్మకంతో ప్రజలు ఉన్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చేపట్టిన పనులను పూర్తి చేయాలన్నారు. రాబోయే ఒకటి, రెండు సంవత్సరాలు ఇబ్బందికరంగా ఉంటుందని ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేని రైతులకు కూడా వన్ బి రికార్డులు తీసుకుని పంట రుణాల మంజూరు చేయాలని అన్ని బ్యాంకర్లకు ఆదేశాలు ఇచ్చామని మంత్రికి వివరించారు. ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులను అన్ని మండలాలకు సమాన స్థాయిలో విభజించి రోడ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో తాగు నీటి నివారణకు గోరుకల్లు రిజర్వాయర్ నుంచి చేపట్టిన తాగునీటి పైపులైన్ నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని మంత్రిని కోరారు. ఆత్మకూరు శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ధాన్యానికి కూడా గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రిని కోరారు. ఆళ్ళగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రకృతి, ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమగ్ర రక్షిత నీటి పథకాన్ని పూర్తి చేసి 20గ్రామాలకు నీరు అందించాలని మంత్రి కోరారు. పాణ్యం శాసన సభ్యురాలు గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ గడివేముల మండలంలో పంట నష్టపోయిన సోయాబీన్ రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆసుపత్రిలో ప్రసవమే... సురక్షితం : గోపాల్

## - బైర్లూటి పిహెచ్‌సిలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమం


గర్భవ తులకు చికిత్సలు నిర్వహిస్తున్న డాక్టర్ గోపాల్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** గర్భవతులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించాలని, అదే సురక్షితమని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గోపాల్, డాక్టర్ పవన్‌కుమార్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి గర్భవతులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. గోపాల్, డా. పవన్ కుమార్‌లు మాట్లాడుతూ గర్భవతులు ప్రతి నెల సమీప ఆసుపత్రిలో చెకప్ చేయించుకొని వైద్యుల సలహాల మేరకు పౌష్టికాహారం, మందులు వాడాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భవతులకు అందించే పౌష్టికాహారంతో పాటు పాలు, గుడ్లు, చేపలు, మాంసం, కూరగాయలు, ఆకుకూరలు లాంటి బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని సూచించారు. అలాగే గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించాలని అదే తల్లిబిడ్డకు సురక్షితమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్సు తులసీ, ల్యాబ్ టెక్నీషియన్ సోమేశ్వరి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు , గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో నెలకొన్న భూవివాదాల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహసిల్దార్ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సచివాలయం దగ్గర రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి మండల తహసిల్దార్ విద్యాసాగర్ ,ఎంపీడీవో శ్రీనివాసులు, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, టిడిపి మండల గోవింద రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలోపు న్యాయపరంగా పరిష్కారం చూపుతామని తమ పరిధిలో లేని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు రెవెన్యూ సద్దస్సుకు 46అర్జీలు రాగ అందులో ముటేషన్ కు 22, భూమి సరిహద్దుల కొలతలకు 7, భూమి స్వభావం మార్పుకు 1, చుక్కల భూములను పట్టా భూములుగా మార్పుటకు 16 వచ్చాయని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే శంకర్ మాణిక్యం, ఎండోమెంట్ అధికారి మద్దిలేటి, రిజిస్టర్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ కర్ణ,టిడిపి నాయకులు రాంభూపాల్ రెడ్డి,గ్రామ రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ, వివిధ గ్రామాలకు చెందిన వీఆర్వోలు,విలేజ సర్వేర్లు, ప్రజలు రైతులు,పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

## - కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎస్వీ మోహన్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రైతు వ్యతిరేక కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరుల విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు మేలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతు పక్షపాతి అయిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి రైతులకు అండగా నిలిచారన్నారు. రైతులను దగా చేసిన కూటమి ప్రభుత్వం చర్యలను నిరసిస్తూ ఈ నెల 13వతేదీన నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిఆపరు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిలు, ఎమ్మెల్సీలు, వైసీపీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. నగరంలోని గౌరీ గోపాల్ హాస్పిటల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి సతీష్, కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య, వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో 29 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

## - మొత్తం 1,206 అర్జీలు స్వీకరణ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలో మంగళవారం 29గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని గోనెండ్ల మండలం గజనహల్లి గ్రామం 46, నందవరం మండలం సోమలగూడూరు గ్రామం 56, కోసిగి మండలం పత్తనూరు గ్రామం 38, తుంబిగనూరు గ్రామం 4, మంత్రాలయం మండలం బూదూరు గ్రామం 13, పెద్దకడుబూరు మండలం బప్పలదొడ్డి గ్రామం 6, ఆదోని మండలం హానవాలు 26, మదిరె 60, హోళగుంద మండలం ఎల్లార్తి గ్రామం 13, కౌతాళం మండలం హల్వి గ్రామం 58, ఎమ్మిగనూరు మండలం ఎమ్మిగనూరు గ్రామం 40, నర్సాపురం గ్రామం 6, కర్నూలు రెవెన్యూ డివిజన్‌లోని ఓర్వకల్లు మండలం ఓర్వకల్లు గ్రామం 52, కల్లూరు మండలం పర్ల గ్రామం 66, వెల్దుర్తి మండలం లక్ష్మీపురం గ్రామం 32, కోడుమూరు మండలం గోరంట్ల గ్రామం 46, కర్నూలు రూరల్ మండలం పూడూరు గ్రామం 24, గూడూరు మండలం పెంచికలపాడు గ్రామం 9, సి.బెళగల మండలం బ్రాహ్మణదొడ్డి గ్రామం 6, పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లోని పత్తికొండ మండలం జూటూరు గ్రామం, 14, తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామం 13, క్రిష్ణగిరి మండలం చిట్యాల గ్రామం 7, మద్దికెర మండలం యాదవల్లి గ్రామం 8, ఆలూరు మండలం మొలగవల్లి గ్రామం 21, చిప్పగిరి మండలం నెమకల్ గ్రామం 21, ఆస్పరి మండలం ములుగుందం గ్రామం 12, హొలహర్వి మండలం బాపురం గ్రామం1, పచ్చరపల్లి గ్రామం 1, దేవనకొండ మండలం జిల్లేడుబుడకల గ్రామం10, మొత్తం 29గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 709అర్జీలను అధికారులు స్వీకరించారు. ఇందులో ప్రభుత్వ భూములపై ఆక్రమణ/రక్షణ 4, ఇంటి స్థలాల కోసం 5, ప్రభుత్వ భూమి కోసం 1, నిషిద్ధ భూముల జాబితా నుంచి తమ భూములను తొలగించాలనే ఫిర్యాదులు 21, రీసర్వే గ్రీవెన్స్‌లు 9, జీఐఎస్‌డబ్ల్యుఎస్ 2, ఇనామ్స్ గ్రీవెన్స్1, ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి 569, రెవెన్యూ అండ్ అదర్ కోర్ట్స్ 1, ఇతరాలు 96 మొత్తం కలిపి 709అర్జీలు వచ్చాయి. రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 6వతేదీ 270అర్జీలు, 9న 227అర్జీలు, 10న 709అర్జీలు మొత్తం ఇప్పటి వరకు 1,206అర్జీలు స్వీకరించారు.

# క్రైమ్ స్పాట్

## ముగ్గురు దొంగలు అరెస్టు

### - 28తులాల బంగారు నగలు రికవరీ


దొంగలను అరెస్టు చూపిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పలు దొంగతనాల కేసుల్లో నిందితులుగా ఉన్న ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్లు నాల్గవ పట్టణ సిఐ మధుసూదన్‌గౌడ్ తెలిపారు. వంశీనాథ్, బాలు, హనుమంతులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 28తులాల బంగారు నగలు రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు. హనుమంతు అంతర్‌రాష్ట్ర దొంగ అని, ఇతనిపై కర్ణాటక రాష్ట్రంలో పలు పోలీసుస్టేషన్‌లలో దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. ముద్దాయిలు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నారన్నారు. ఇంటి యజమానులు బయటి ప్రదేశాలకు వెళ్లేటప్పుడు బంగారు, డబ్బు ఇంట్లో ఉంచవద్దన్నారు. సీసీ కెమెరాలు, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. లాక్డ్ హౌస మానిటరింగ్ సిస్టమ్‌ను చేసుకోవాలని డీఎస్పీ జె.బాబుప్రసాద్ సూచించారు. ముద్దాయిలను పట్టుకోవడంలో, రికవరీలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అభినందించారు. ఈ సమావేశంలో 4వపట్టణ ఎస్ఐలు గోపీనాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న శ్రావణి

**పాణ్యం, మేజర్‌న్యూస్:** స్థానిక రచ్చకట్టకు చెందిన బొమ్మినేని శ్రావణి (33) మంగ్గవారం ఉదయం ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థిక సమస్యలు వలన ఆత్మహత్య చేసుకున్నట్లు సిఐ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈమెకు బనగాన పల్లె మండలం, ఎనగండ్ల గ్రామానికి చెందిన బొమ్మినేని బాలసుంకన్న తో 14 సంవత్సరముల క్రితం వివాహం అయినట్లు తె లిపారు. వీరికి ఒక కుమారుడు (10) కలదు. సు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుండెపోటుతో కూలి మృతి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన దినసరి కూలి బోయ రాముడు మంగళవారం యధావిధిగా కూలి పనికి వెళ్ళడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. లద్దగిరి రోడ్డు పక్కనగల మిరప పొలంలో కూలి పనిచేయడానికి వెళ్ళడంతో మిరపకాయలు తెంపుతూ ఉన్నట్టుండి ఒక్కసారిగా కుప్పకూలి కింద పడడంతో అక్కడ ఉన్న స్థానిక కూలీలు వెంటనే వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారని కూలీలు తెలిపారు. అప్పటికే బోయ రాముడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించినట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరిని జైలుకు పంపినట్లు టుటౌన్ సిఐ నాగరాజరావు తెలిపారు. సోమవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన శ్రీకాంత్‌గౌడ్, మారేష్‌లు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పట్టుకొని చెక్ చేయగా మద్యం సేవించినట్లు కోర్టులో హాజరుపరచగా జడ్జి రెండురోజుల రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని పెద్దకొప్పెర్ల గ్రామానికి చెందిన బాలసుబ్బరాయుడు (55) అనే వ్యక్తి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు రేవనూరు ఎస్సై భూపాలుడు తెలిపారు. ఎస్సై వివరాల మేరకు బాలసుబ్బరాయుడు బ్యాంకులో, ప్రైవేట్ వ్యక్తుల వద్ద దాదాపు రూ.10 లక్షల వరకు అప్పులు చేశాడు. తీసుకున్న అప్పులు చెల్లించాలని అప్పుదారులు ఒత్తిడి చేయడంతో మనస్తాపం చెందిన బాలసుబ్బరాయుడు క్రిమి సంహారక గులికలు తిని అపస్మారక స్థితికి చేరుకవడంతో కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# భూ సమస్యలను పరిష్కరించడానికే రెవెన్యూ సదస్సులు


ఎల్లార్తి గ్రామ సభలో మాట్లాడుతున్న తహశీల్దార్

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** భూ సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహశీల్దార్ కె.సతీశ్‌కుమార్ అన్నారు.మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో మంగళవారం రెవిన్యూ సదస్సుపై గ్రామ సభను నిర్వహించారు.భూ సమస్యలపై 13 మంది రైతులు అర్జీలను అందించడం జరిగింది.వాటిని పరిశీలించి 45 రోజుల్లో పరిష్కారం చేస్తామని తహశీల్దార్ తెలిపారు.ప్రజల వద్దకు అధికారులు వచ్చేలా ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుందని రైతులు,లబ్దిదారులు ఏమైన రెవిన్యూ సమస్యలు ఉంటే అర్జీల మూలకంగా అందించాలని చెప్పారు.రెవిన్యూ సదస్సు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామ సభ కార్యక్రమానికి ఎంపిటిసి బసప్ప,వైసీపీ నాయకుడు దరగప్ప,డిటి నిజాముద్దీన్, ముకుందరావు, విఆర్‌లు ప్రహ్లద్, దామోదర్, సురాంజనేయులు, లక్ష్మీనారాయణ, నరసప్ప, దేవాదయశాఖ అధికారి నరేంద్ర, ఫారెస్టు గార్డు విమల్, టీడీపీ నాయకులు మల్లికార్జున, చిదానంద, బందప్ప, మహేష్, రైతులు పాల్గొన్నారు.

## మానవ హక్కులపై అవగాహన అవసరం


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** మానవ హక్కులపై అవగాహన ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పురుషులు) ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి అన్నారు. మంగళవారం కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మానవ హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హేమంత్, ఆర్.రోషన్న, నాగరత్నమ్మ, నాగన్న, మాదన్న పాల్గొన్నారు.

## పాలకవీటి విజయ్‌కుమార్‌కు సన్మానం


పాలకవీటి విజయకుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్‌ను మంగళవారం ఆళ్ళగడ్డ తాలూకా నాయిబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, కళాకారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు శ్రీనివాసులు, బాలుఉసేనయ్య, రామచంద్రుడు, కిట్టు, శివప్రసాద్, ఈశ్వర్, బాలు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవన్యూ సదస్సులు

**– తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్**


రైతులతో మాట్లాడుతున్న అధికారులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రైతు సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో 24 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ధృవపత్రాలు అన్ని సక్రమంగా ఉంటే వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లు సత్యదీప్, నాగన్న, ఏఎస్ఐ మేరీ జయంతి, గ్రామ సర్పంచు ప్రకాశం, మాజీ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మండల సర్వేయర్ అతీఫ్, విఆర్ఓలు బాలకృష్ణ, సాయిబాబా, సర్వేయర్లు స్వామన్న, కుమార్, సుమతి, మధన్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కార వేదిక... రెవెన్యూ సదస్సులు



రెవెన్యూ సదస్సులో అర్జీలను స్వీకరిస్తున్న తహశీల్దార్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రామాల్లో రైతులు, ప్రజల భూమస్యలు పరిష్కరించేందుకు వేదికగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రత్నరాధిక కోరారు. మంగళవారం మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో భూసమస్యలకు సంబంధించి మొత్తం 14 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఆయా గ్రామాల్లో నిర్వహించినప్పుడు భూసమస్యలు ఏవైన ఉంటే దరఖాస్తు చేసుకోని పరిష్కరించుకోవాలని అన్నారు. భూసమస్యల కోసం కార్యాలయాల చుట్టు తిరగకుండా ఆయా గ్రామాలకు చెందిన భూసమస్యలను ఆ గ్రామంలోనే పరిష్కరించే విధంగా రెవెన్యూ సదస్సులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ముందుగా రెవెన్యూ సదస్సులకు హాజరైన తహశీల్దార్‌కు రైతు సంఘం నాయకులు మహబూబ్ బాష రైతులతో కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆంజనేయులు, మండల సర్వేయర్ రాజశేఖర్, విఆర్ఓలు , సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ పంట నమోదు చేసుకోండి


మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారిణి స్వాతి

**బండిఆత్మకూరురూరల్, మేజర్ న్యూస్ :** రబీ సీజన్లో పంటలు వేసిన రైతులు రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని స్వాతి తెలిపారు. మంగళవారం ఈర్నపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రబీలో పంట నమోదు తో పాటు ,పంట భీమ ప్రీమియం ను రైతులు ఎన్ సిఐపి పోర్టల్ నందు వ్యక్తిగతంగా నమోదుచేసుకోవాలని అన్నారు. పశుగణన సర్వేకు రైతులు సహకరించాలని వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ గౌసియ బేగం సూచించారు. పశు గ్రాసం పెంపకం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిఏ సాస్మాట్,రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింది

**పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**


గోడపత్రికలను విడుదల చేస్తున్న వైకాపా నేతలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** అధికారంలోకి వస్తే రైతులను రాజులను చేస్తామని బూటకపు మాటలు చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తరువాత వారిని నట్టేట ముంచిన ఘతన కూటమి ప్రభుత్వానిదేనని పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని జిల్లా వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎస్వీ.మోహన్‌రెడ్డి ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కంగాటి శ్రీదేవమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ఎలా అమ్ముకోవాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో రైతన్నలు ఉన్నారన్నారు. వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఖరీఫ్ సీజన్ కంటే ముందే రైతుల ఖాతాలలో రూ.13,500లు జమ చేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల కంటే ముందు చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ అని చెప్పి ఈ సంవత్సరం రైతులను దగా చేశారన్నారు. వైయస్.జగన్ పాలనలో రైతుల తరపున పంటల భీమాను గత ప్రభుత్వమే చెల్లించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. ఇప్పటి టిడిపి ప్రభుత్వం మాత్రం భీమాను రైతులే చెల్లించాలని, దీనివల్ల రైతులకు పంటలకు భీమా లేక నష్టపోవడం జరుగుతుందన్నారు. రైతులు మండల కేంద్రాలకు వెళ్ళి ఇబ్బందులకు గురౌతున్నారన్న విషయాన్ని గమనించి జగనన్న ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాలను పూర్తి చేసి రైతుల పట్ల విధేయత చాటుకున్నారన్నారు. విత్తనాలను, ఎరువులను గ్రామంలోనే అందించి, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించారన్నారు. రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేక ప్రస్తుత ప్రభుత్వంలో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఈనెల 13వ తేదిన నష్టపోతున్న రైతుల తరపున ధర్నా చేపట్టబోతున్నామన్నారు. అనంతరం ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను వైకాపా నేతలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సతీష్, కర్నూలు జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ సుభాషచంద్రబోస్, నగర కార్పోరేటర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి :ఏపీయూడబ్ల్యూజె

**– జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందజేత**



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజె నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, నంద్యాల జిల్లా ఇన్‌చార్జ్ పయ్యావుల కేశవ్‌కు ఏపీయూడబ్ల్యూజె నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం మంత్రి నంద్యాలకు వచ్చిన సందర్భంగా ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్‌సుందర్‌లాల్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబులు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న జర్నలిస్టులకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని అన్నారు. ప్రెస్ క్లబ్ కోసం ఏపీయూడబ్ల్యూజె యూనియన్‌కు స్థలాన్ని కేటాయించాలని అన్నారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీ కల్పించాలని కోరారు. జర్నలిస్టుల మీద దాడులకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. అనంతరం మంత్రులు పయ్యావుల కేశవ్, బిసి జనార్ధన్‌రెడ్డి, ఎన్ఎండి ఫరూక్‌లు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవ తీర్మానం హర్షణీయం

**యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడు అవినాష్‌శెట్టి**


మాట్లాడుతున్న అవినాష్‌శెట్టి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని డిసెంబర్ 21న జరుపుకోవాలంటూ భారత్, చైనా, రష్యా, జాన్ తదితర దేశాలు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో 193దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించడం పై యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలు కేంద్రంగా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనుబంధ యోగా శిక్షకుడు, న్యాయ నిర్ణేతల, రాష్ట్ర జిల్లా అసోసియేషన్ సభ్యులతో జూమ్ మీటింగ్ ద్వారా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ ధ్యాన్ దివస్ విశ్వమానవ పరివర్తన, శాంతి స్థాపనకు ఆధారం కాగలదని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ బీసీ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించి యోగాతోపాటు ధ్యానంపై అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో డిసెంబర్ 21వతేదీన ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించాలని కోరారు. అంతకుముందు భారత ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర యోగా సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.


## కూటమి ప్రభుత్వం రైతులను నట్టేటా ముంచింది

**– నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి**


మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** అన్నదాతను కూటమి ప్రభుత్వం నట్టేటా ముంచిందని నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యేయ కాటసాని రాంభూపాల్ అన్నారు. మంగళవారం నగరంలోని తన కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలిచిందన్నారు. ఎక్కడా దళారీలు లేని వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను గాలికొదిలేసిందన్నారు. రైతులకు ఇంతవరకు ఇన్‌పుట్ సబ్సిడీని అందజేయాలన్నారు. కరువు మండలాలను ప్రకటించడంలో కూడా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైతులను ఆదుకోవాలని కోరుతూ ఈ నెల 13న వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. రైతులతో కలిసి ఉదయానంద హోటల్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు దండు లక్ష్మికాంతరెడ్డి, గాజుల శ్వేతారెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, సాన శ్రీనివాసులు, వైసీపీ నాయకులు మిద్దె తిరుపాలు, ఉలిందకొండ రమణారెడ్డి, బెల్లం గోపాల్‌రెడ్డి, తిరుమలేష్‌గౌడ్, సాయి, పెద్దన్న పాల్గొన్నారు.

## బాలభారతి పాఠశాలకు 10 లక్షల చెక్కు అందజేత



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బాలభారతి పాఠశాలకు 10 లక్షల చెక్కును విరాళంగా తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం పాఠశాలయాజమాన్యానికి, ఐక్య సంఘంగౌరవ సలహదారురాలు విజయభారతమ్మ కి అందజేశారు. నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల జగదీశ్వర్ రెడ్డి, తానా మెంబర్ ఎన్ఆర్ఐ పొట్లూరు రవి, వ్యాపారవేత్త ముప్ప రాజశేఖర్,మధు, లు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల భారతి పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు లేని పిల్లల కోసం తానా ఫౌండేషన్ గత ఐదు సంవత్సరాలుగా విరాళాలు అందజేయడం జరుగుతుందని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు రత్నమ్మ,టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, గుట్టపాడు మోహన్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి ఎస్సీ సెల్ నాయకులు ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం


**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్:** రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రముఖ డాక్టర్ శంకర్శర్మ అన్నారు. మంగళవారం నగరంలోని కర్నూలు బ్లడ్ సెంటర్లో అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్శర్మ మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మవద్దన్నారు. యువత రక్తదాన శిబిరాల్లో విరివిగా పాల్గొనాలన్నారు. ప్రతిరోజు వ్యాయమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు బ్లడ్బ్యాంక్ ఇన్చార్జి డాక్టర్ రవికాంత్, మణిబాబు, నాగార్జున పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు రెండు విడతలలో శిక్షణ



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు మండల అధికారులు గ్రామ సర్పంచులకు రెండు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని ఎంపీడీవో శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వము నిర్దేశించినటువంటి 9 థేమ్ లలో 571 లక్ష్యాలను గ్రామస్థాయి నుండి విజయవంతంగా అమలు చేయుటకు వివిధ శాఖలకు సంబంధించిన మండల అధికారులకు గ్రామ సర్పంచులకు గ్రామ సచివాలయ సిబ్బందికి రెండు రోజులు 12,13తేదీలు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మరియు 17,18 తేదీలలో రెండు విడతలుగా ఏర్పాటుచేయడమైనదని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆయా శాఖలకు సంబంధించిన మండలఅధికారులు,సర్పంచులు, సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ హాజరు కావాలని తెలిపారు.

## మంత్రి పయ్యావుల కేశవ్ను సన్మానించిన ఎమ్మెల్యే



మంత్రిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య, డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్

**జూపాడుబంగ్లా, మేజర్న్యూస్ :** నంద్యాలలో జరుగుతున్న నీటి పారుదల సలహామండలి సమావేశానికి హాజరైన నంద్యాల జిల్లా ఇన్చార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్ను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో యాదవ సంఘం కార్పోరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధి, యాదవ సంఘం అభివృద్ధి పట్ల చర్చించినట్లు ఎమ్మెల్యే, డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎంసి చైర్మెన్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

### స్వయం ఉపాధితో మహిళలకు

## ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం : కోట్ల చిత్రమ్మ



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధితో మహిళలకు ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, టిడిపి యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మ అన్నారు. మంగళవారం బేతంచెర్ల పట్టణంలోని ప్రభుత్వ అతిధి గృహం నందు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో బాగంగా పార్టీలకు అతీతంగా మహిళల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గృహాణిలకు,నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబం అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి మార్గానిర్దేశకులు అవుతారని అన్నారు. టైలరింగ్, చేతివృత్తి పనులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పేపర్ ప్లేట్ల తయారీ,గార్మెంట్ రెడ్ మెంట్ షాపులు,మొదలగు 25 పథకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వివిధ రంగాలలో ఆసక్తి గల మహిళలు ముందుకు వస్తే వారికి ఉచిత శిక్షణతో పాటు ప్రభుత్వం



తరపున అర్హత ఉన్నవారికి బ్యాంకర్లతో సబ్సిడీ రుణాలు మంజూరు చేయిస్తామని అన్నారు. ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆసక్తిగల మహిళలు తమ పేర్లు నమోదు చేసుకుంటే వారికి నచ్చిన రంగంలో అవగాహన కల్పిస్తామని ఉపాది లేని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమేశ్వర్ రెడ్డి,బుగ్గన మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాలు నియమాలు పాటించండి : కిరణ్కుమార్


గర్భవతికి వైద్య సేవలు చేస్తున్న డాక్టర్ కిరణ్కుమార్

**బండిఆత్మకూరురూరల్, మేజర్న్యూస్ :** ప్రజలు ఆరోగ్య నియమాలు కచ్చితంగా పాటిస్తూ, ఆహారపు అలవాట్లలో మార్పులు తెచ్చుకోవాలని నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని సంతజుటూరు గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ జీవనశైలికి అనుగుణంగా ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. మితిమీరిన స్థాయిలో మద్యపానం, మాంసాహారం తీసుకోవడం వల్ల జీర్ణ ప్రక్రియ జరిగే సందర్భంలో కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. అలాగే చలికాలంలో వచ్చే అనారోగ్య సమస్యలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. చలి అధికమైనప్పుడు డయాబెటిస్, శ్వాసకోశ వ్యాధులతో బాధపడే రోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భవతులకు పరీక్షించి వైద్య సేవలు అందజేసి తగు సూచనలు చేశారు. అనంతరం వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగుల ఇంటి వద్దకు వెళ్లి వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వీరమ్మ ,ఆశా కార్యకర్తలు సువర్ణ, బేబి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

### తహశీల్దారు పద్మావతి

**బండిఆత్మకూరురూరల్, మేజర్న్యూస్ :** గ్రామాల్లో నిర్వహించే రెవిన్యూ గ్రామ సభలు ద్వారా భూ సమస్యలకు పరిష్కరించుకోవాలని బండి ఆత్మకూరు తహసీల్దారు పద్మావతి ప్రజలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం తహసీల్దారు పద్మావతి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో గ్రామానికి సంబంధించి రెవెన్యూ రికార్డులను, అడంగళ్, 22 –ఎ లిస్ట్, అసైన్డ్ ల్యాండ్ లో పూర్తి సమాచారంతో ప్రజలు అందుబాటులో ఉంచామన్నారు. రైతులు వారి భూ సమస్యలు రికార్డులతో సరిచూసుకొని ఏమైనా తేడాలుంటే గ్రామ సభలో ఆర్జీల రూపంలో స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారమని తెలిపారు. కొందరు రైతులు సొసైటీ భూముల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దారు దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం జరిగిన ఈర్నపాడు రెవెన్యూ సదస్సులో 8 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించినట్లు తహసీల్దారు పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ షాహిన్ పర్వీన్, విఆర్ఓ లు అబ్దుల్ కలాం, ఆది శేషయ్య, వెంకటేశ్వర్లు, రమణ, విలేజ్ సర్వేయర్ బాలర్ని, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.


అర్జి స్వీకరిస్తున్న తహసీల్దారు పద్మావతి



## డిడిగా బాధ్యతలు స్వీకరణ

**కర్నూలు లీగల్ మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా మొదటి అదనపు సెషన్స్ మరియు జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మరియు ప్రాసిక్యూషన్ ఆఫ్ డిప్యూటీ డైరెక్టర్ గా చెన్నా సరళ దేవి మంగళవారం పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఢిల్లీ ఆంధ్ర భవన్ అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ ప్రత్యేక అధికారి గా విధులు నిర్వహించారు . కర్నూలు జిల్లాకు చెన్నా సరళా దేవి బదిలీపై రావడంతో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కర్నూల్ జిల్లా లో పనిచేస్తున్న పీపీలు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపీలు శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి , సుస్మిత, భాస్కర్ , ఖాదర్ , గోపాలకృష్ణ , ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## ఆర్యవైశ్య కుటుంబం అదృశ్యం కథ సుఖాంతం

### – సూర్యకు కృతజ్ఞతలు తెలిపిన నాగరాజు

సూర్య ఎఫెక్ట్

**నంద్యాల, మేజర్న్యూస్బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలో అదృశ్యమైన ఆర్యవైశ్య కుటుంబం కథ సుఖాంతమైంది. నంద్యాల పట్టణానికి చెందిన ఆర్యవైశ్యుడు నాగరాజు కుటుంబం వ్యాపారంలో భాగంగా అద్దెకు తీసుకున్న దుకాణదారుల బెదిరింపులతో నంద్యాలను విడిచిన విషయం పాఠకులకు విధితమే. సోమవారం రాత్రి నాగరాజు కుటుంబం నంద్యాలకు చేరుకుంది. మంగళవారం దుకాణదారులు దుకాణాలను ఖాళీ చేశారు. నాగరాజు కుటుంబం అదృశ్యం కావడంతో సూర్య దినపత్రిక కథనంతో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. నాగరాజు కుటుంబం సూర్య దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. తన సమస్యపై స్పందించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానంగా ఆర్యవైశ్యులు రాజకీయ పార్టీల నాయకులు తన సమస్యను పోలీసు దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారానికి కృషి చేశారన్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగమహేష్, ఆర్యవైశ్య నాయకులు ఖండే శ్యామ్సుందర్లాల్, బింగుమళ్ళ శ్యామ్సుందర్ గుప్తాలు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నాగరాజు అంశంలో మంత్రి ఫరూక్తోపాటు ఆయన తనయులు ఫిరోజ్, ఫయాజ్లు ప్రత్యేక శ్రద్ధ కనబరచారన్నారు. పోలీసు అధికారులతో మాట్లాడి నాగరాజు సమస్య పరిష్కారానికి కృషి చేశారన్నారు. నాగరాజును పలువురు ప్రముఖులు కలసి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న నాగరాజు

సూర్య
బుధవారం | 11 డిసెంబరు 2024

# ఆర్టీఐ చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జే. యల్లప్ప

### బ్రాహ్మణదొడ్డి లో రెవిన్యూ సదస్సు..



గ్రామ రెవిన్యూ సదస్సు లో పాల్గొన్న మండల అధికారులు

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని బ్రాహ్మణదొడ్డిలో మంగళవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ తో పాటు మండల ప్రతేక అధికారి శ్యామల పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరించిన అధికారులు దరఖాస్తులను నాణ్యతతో పరిశీలించి పరిష్కరిస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో భూ సరిహద్దుల, ఆన్లైన్, మ్యుటేషన్ వంటి సమస్యలపై ఆరు దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రతేక అధికారి శ్యామల, తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి. వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల కమిటీ చైర్మన్ గా శేషప్పనాయుడు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గోనెగండ్ల మండలంలోని పెద్దనేలటూరు గ్రామంలో ఉన్న చెన్నకేశవస్వామిదేవాలయం, ఈశ్వరదేవాలయం, ఆంజనేయస్వామి దేవాలయంలకు ఆలయాల కమిటీ నూతన చైర్మన్‌గా గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు శేషప్పనాయుడిని ఎకగ్రీవంగా గ్రామ ప్రజలు, పెద్దలు ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులుగా గొల్ల శిరీషా, హరిజన తిక్కయ్య, చాకలి కేశన్న, లక్ష్మీకాంతయ్యశెట్టిలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శేషప్పనాయుడు మాట్లాడుతూ తన పై గ్రామ పెద్దలు పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని దేవాలయాల అభివృద్ధికి పాటు పడతానన్నారు. ఈ ఎన్నిక స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీరన్నగౌడ్, బసవరాజుస్వామి. మాజీ సర్పంచ్ వీరన్న, శిల్పిశ్రీనివాసులు, గొల్లరాముడు, రామాంజినేయులు. సోమన్న, నారాయణ, గోపాల్. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆగని ఎండీయూల అక్రమ రేషన్ దందా


లబ్ధిదారుల వద్ద రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా విజిలెన్స్ అధికారులు రేషన్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినా ఎండీయూలు మాత్రం ప్రజల వద్ద నుంచి ఎక్కువ రేటుకు బియ్యాన్ని కొని వ్యాపారుల ద్వారా పక్క రాష్ట్రాలకు తరలిస్తూనే ఉన్నారు. కర్నూలు నగరంలో ఇప్పటి వరకు ఇద్దరు ఎండీయూలను సస్పెండ్ చేయడంతోపాటు ఇద్దరు డీలర్లపై 6-ఏ కేసులు(దొంగతనం) నమోదు చేసినా ఎండీయూలు మాత్రం తమ దందాను కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని ప్రజల వద్ద నుంచి బలవంతంగా డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసి ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని ప్రజలకు అందనివ్వకుండా బియ్యాన్ని వేయకుండా రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ తమ దందా కొనసాగిస్తున్నారు. దీనికి నగరంలోని ఓ సామాజిక వర్గానికి చెందిన నలుగురు ఎండీయూలు ,బుధవారపేటకు చెందిన అదే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు వ్యాపారులు బలవంతంగా వారి వద్ద నుంచి బియ్యాన్ని సేకరించి తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్నారు. సివిల్ సప్లయ్ అధికారులు దీనిపై దృష్టికి పెట్టకపోగా విజిలెన్స్ అధికారులు దాడులు చేసినా నగరంలో ఎక్కడా బియ్యం పట్టుబడకపోవడం శోచనీయం. జిల్లాలో పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యం పట్టుబడుతోంది. గత మూడురోజులుగా విజిలెన్స్ అధికారులు గోడౌన్‌లపై కూడా దాడులు చేసి అక్రమ బియ్యం నిల్వ ఉన్నాయని తనిఖీ చేసిన ఎక్కడా పట్టుబడినట్లు దాఖలాలు లేవు. దీనికి సంబంధించిన సివిల్ సప్లయ్ అధికారులు పూర్తిస్థాయిలో స్పందించకపోవడం వల్లే ఈ రేషన్ దందా కొనసాగుతుందని ప్రజల్లో బలంగా చర్చ జరుగుతుంది. దీనిపై జిల్లా కలెక్టర్,సివిల్ సప్లైఅధికారులుఎలాంటిచర్యలుతీసుకుంటారో వేచి చూడాల్పిందే..

# జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ఉమ్మడి కర్నూలు జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణ అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను డిసెంబరు 12వ తేదీ గురువారంనాడు ఉదయం 9ః30 నిముషాల నుండి 5ః30 నిముషాల వరకు గుత్తిరోడ్డులో ఉన్న నెహ్రూ హైస్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు మంత్రి బి.సి తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్‌మేళాకు దాదాపుగా 30 కంపెనీలు 1000మందికి ఉద్యోగాలు కల్పిస్తాయన్నారు. ఇంటర్, డిగ్రీ, ఎం.బి.ఎ, బి.బి.ఎ, బిటెక్ చదివిన విద్యార్థులు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయస్సు ఉన్న వారు అర్హులని తెలిపారు. మరింత సమాచారం కోసం త్రివిక్రమ్ 9603232977 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ



**పాములపాడు మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆత్మకూరు రూలర్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు పెండింగ్ కేసులపై ఆరా తీశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పోలీసు నిఘా ఉంచాలని ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు అక్రమంగా నాటుసార మద్యం విక్రయాలపై అలాంటి వారి పట్ల కేసులు నమోదు చేయాలని ఆయన వెంట ఎస్సై సురేష్ బాబు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బాల్య వివాహాలు వద్దు.. సిడిపిఓ కోటేశ్వరమ్మ




**మిడుతూరు మేజర్ న్యూస్:** బాల్య వివాహాలు వద్దు..వారి జీవితానికి పునాది బాట చదువే ముద్దు అని ఐసిడిఎస్ ప్రాజెక్టు నందికొట్కూరు సీడీపీఓ కోటేశ్వరమ్మ అన్నారు. మంగళవారం మిడుతూరు మండల కేంద్రంలో వెలుగు పొదుపుసమాఖ్య కార్యాలయంలో మహిళల అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ రేణుకా దేవి అధ్యక్షతన బాల్య వివాహాలపై ఒక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ మరియు మిడుతూరు ఎంపీడీవో దశరథ రామయ్య, డాక్టర్ తిరుపతి,ఏపీఎం సుబ్బయ్య హాజరై బాల్య వివాహాల గురించి వారు శిక్షణ ఇచ్చారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 23 సంవత్సరములు పైబడిన తర్వాతనే వివాహాలు చేయాలని అన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేయటం వల్ల కలిగే నష్టాల గురించి వారు వివరించారు. అమ్మాయిలను కానీ మరియు అబ్బాయిలను కానీ మంచిగా చదివించాలని అప్పుడే వారి జీవితానికి తల్లిదండ్రులు పునాది బాట వేసినట్లు అవుతారని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా సరే చిన్న వయసులో వివాహాలు చేసినట్లయితే బాల్య వివాహాలు చేయటం వల్ల కలిగే నష్టాల గురించి వారికి వివరించాలని అంతేకాకుండా మా దృష్టికి తీసుకు వస్తే తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని కోటేశ్వరమ్మ అన్నారు. తర్వాత బాల్య వివాహాల పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్గయ్య,కడుమూరు పిహెచ్సి సిహెచ్ఓ రంగస్వామి,తలముడిపి బాలసుబ్బారెడ్డి మరియు సచివాలయ మహిళా పోలీసులు,వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు


అర్జీలను స్వీకరిస్తున్న సంబంధిత అధికారులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రెవిన్యూ సదస్సుతో భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ శేషఫణి, స్పెషల్ అధికారి విజయ్ కుమార్, సబ్ రిజిస్టర్ శ్రీనివా సులు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు సంబంధించిన భూ సమస్యకు పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సును స్థానిక కురుని కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ మేరకు లబ్ధిదారుల నుండి అర్జులను స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూఎన్నో ఏళ్లుగా అపిష్కృతంగా ఉన్నభూసమస్యలను ఈ సదస్సు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. సదస్సులో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్టాదార పాస్ పుస్తకాల్లో విస్తీర్ణం ఎక్కువ,తక్కువ,పాస్ పుస్తకాల్లో పేరు మార్పుల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అర్జీలు స్వీకరించిన వెంటనే రశీదులు ఇస్తారని, అదే రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసి 40రోజుల వ్యవధిలో విచారణ చేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులే లేని పాఠశాల..

మరో తరగతి గదిని తాళం వేసిన ఉపాధ్యాయులు


ఏంతాండాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు,లేక ఖాళీ బెంచులతో ఉన్న దృశ్యం


పాఠశాలలోశివ పూజలు చేసుకుంటున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని ముత్యాలపాడు మజరా గ్రామమైన ఎంతండ గ్రామంలో విద్యార్థులు లేకపోవడంతో పాఠశాల భవనాన్ని ఖాళీగా ఉంచిన వైనం నెలకొంది. మంగళవారం మండలంలోని ఎంతాండ గ్రామము సరస్వతి గ్రామముగా పిలుచుకుంటారు. గ్రామంలో ఏ ఒక్క మనిషి అయిన కనీసం డిగ్రీ అయినా చదివి ఉంటాడు. మండలంలో ఈ గ్రామాన్ని సరస్వతి పుత్రుల నిలయమని పిలుచుకుంటున్న గ్రామంలో నేడు విద్యార్థులు లేక ఖాళీగా ఉంచి అక్కడ ఉన్న ఉపాధ్యాయుడు బయట ఉండడం జరిగింది. గ్రామంలో 29 విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా ఉపాధ్యాయులు అక్కడ పనిచేయుచున్నారు గ్రామానికి సమీపంలో ఉన్న చక్రవర్తుల పల్లె యూకో ఉపాధ్యాయుడు కావడంతో ఆ ఉపాధ్యాయుడు తెలుగు పెట్టడం వల్ల ఇక్కడ పనిచేయుచున్న మరో ఉపాధ్యాయుడు ఆ పాఠశాలకు డిప్యూటేషన్ పై వెళ్లడం జరిగింది. దీంతో రెండవ తరగతి అదనపు భవనం తాళం వేశారు. ఉన్న విద్యార్థులు మరి పాఠశాలకు రావడం లేదు, లేక ఇంకా ఏ కారణం ఈరోజు స్కూల్ కి రాకపోవడంతో పాఠశాలను తెలిసి అక్కడ ఉన్న ఉపాధ్యాయుడు ఓ ప్రైవేటు ప్రోగ్రామ్ కు హాజరై పాఠశాలను తెరసి ఉంచడం కొసమెరుపు. మరో పాఠశాల గదిని ఓ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఇచ్చి మరో అదనపు గదికి తాళం వేయడం జరిగింది.

# నూతన వంగడాల వైపు రైతులు మొగ్గు చూపాలి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని మదార్‌పురం గ్రామంలో నేషనల్ సీడ్స్ కార్పోరేషన్, కర్నూలు వారు పంపిణీ చేసిన టిసిజిఎస్ 1694 వేరుశనగ నూతన రకాన్ని గ్రామానికి చెందిన రైతు రాజగోపాల్ పొలములో మంగళవారం నేషనల్ సీడ్స్ కార్పోరేషన్ అధికారి డాక్టర్ కేశవమూర్తి, ప్యాపిలి మండల వ్యవసాయ శాఖ అధికారి అక్బర్‌భాషలు పరిశీలించారు. ఈ సదర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ టిసిజిఎస్ 1694 వేరుశనగ నూతన వంగడంపై క్షేత్రస్థాయి దినోత్సవం కాకర్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రైతులు అధిక దిగుబడులనిచ్చే నూతన వండాలపై మొగ్గు చూపాలని, పాత రకాలకు స్వస్తి పలకాలని ఏరియా మేనేజర్ రైతులను కోరారు. నేషనల్ సీడ్స్ కార్పోరేషన్, కర్నూలు వారు విత్తనోత్పత్తి భూమేశ్వర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సంఘం వెల్దుర్తి వారి ఆధ్వర్యంలో చేపట్టినట్లు ఏరియా మేనేజర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేషనల్ సీడ్స్ కార్పోరేషన్, కర్నూలు నందు అన్ని రకాల నాణ్యమైన విత్తనములు విత్తనోత్పత్తిపై రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనోత్పత్తి తరువాత రైతుల నుండి మార్కెట్ కంటే 15 శాతం ఎక్కువ ధరతో కొంటామని రైతులకు తెలిపారు. నేషనల్ సీడ్స్ కార్పోరేషన్ కర్నూలు నందు బ్రీడర్ మరియు ఫౌండేషన్ విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, రైతు ఉత్పత్తిదారుల సంఘం, సిఈఓలు శివ, చిన్న ఇమామ్, సేంద్రియ వ్యవసాయం ఇంచార్జ్ జనార్ధన్, కలాం, ప్రమీళ, బందేనవాజ్, రైతులు పాల్గొన్నారు.



# ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగివుండాలి

**-ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు జే.యలప్ప**
**-ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు**




**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని స్త్రీ శక్తి భవన్ నందు మానవ హక్కులు, ఆర్టీఐ చట్టాలపై ఫోరం ఫర్ ఆర్టీఐ ఆధ్వర్యములో అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం కాగా ఈ సందర్భం మానవ హక్కులు, ఆర్టీఐ పరిధిలోని హక్కులకు సంబంధించిన సెక్షన్స్, సమాచారం కోరే విధానం, విది విధానాల పై ప్రజలకు ఫోరం ఫర్ ఆర్టీఐ సభ్యులకు అవగాహన కల్పించారు. ఇదేశ ప్రజలకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన బలమైన ఆయుధం సమాచార హక్కు చట్టం ఈ చట్టం ద్వారా ఈ ప్రభుత్వ కార్యాలయాల నుండి గోప్యత సమాచారం పొందవచ్చు, అవినీతి, అక్రమాలు వెలికితీయవచ్చు, అలాగని దానాపేక్షకు లోబడి సమాచార చట్టంను అడ్డం పెట్టుకొని అక్రమాలు పాల్పడి సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు జే. యెల్లప్ప సూచించారు. ఈ కార్యక్రమంలో జోజీ, యండి. శశిధర్ కుమార్, బుడ్డన్న, ఆనంద్, ఆటో లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఒక్కో పనికి ఒక్కో రేటు

**బనగానపల్లె మేజర్,న్యూస్ః**బనగానపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉద్యోగులు సమయానికి రాక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇక్కడ చేసే ప్రతి పనికి ఒక రేటు కట్టి ముక్కు పిండి వసూలు చేస్తున్నారంటే పరిస్థితి ఎక్కడిది దాకా వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. బనగానపల్లె సబ్ రిజిస్టార్ కార్యాలయానికి ప్రతి రోజు ఎంతో మంది తమ క్రయ విక్రయాల రిజిష్ట్రేషన్ కోసం వస్తూ ఉంటారు. అయితే ఇక్కడి సిబ్బంది మాత్రం సమయపాలన పాటించకుండా వారికి ఇష్టం వచ్చినప్పుడు కార్యాలయానికి వస్తుండటంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ఇక్కడ కిందిస్థాయి సిబ్బంది పెత్తనం చేతివాటం బాగా పెరిగిపోయాయి. ప్రతి పనికి ఒక్కొ రేటును చెప్పి వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా రైతులు ఈ.సి, నకలు, మార్కేట్ వాల్యు, సర్చ్ రిపోర్ట్ తదితర వాటి కోసం నిత్యం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉన్నారు. అయితే ఇక్కడ పనిచేసే ఓ కిందిస్థాయి ఉద్యోగి డబ్బులిస్తే కానీ పని చేయడం లేదని పైగా మీరడిగిన సమాచారం పూర్తిగా లేదని ఆ రికార్డులన్నీ కాలిపోయాయని వెనక్కి పంపిస్తున్నారు. డబ్బులిస్తే మాత్రం వారికి కావలసిన సమాచారాన్ని (పత్రాలను) అందజేస్తున్నారు. ఇదంతా సబ్ రిజిష్టార్‌కు తెలిసే జరుగుతుందా అన్నది ప్రశ్నార్థకం. ఉద్యోగం ఉన్న చోటే నివాసం ఉండాలన్న నియమాన్ని ఎప్పుడో మరిచిపోయారు. వారు వచ్చే వరకు సమయం ఎంతైనా సరే ప్రజలు , రైతులు ఎదురు చూపులు చూస్తూ గడపాల్సిందే వారు మాత్రం సమయానికి రారు వచ్చినా పనులు చేయరు చేయాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు బనగానపల్లె సబ్ రిజిష్టార్ కార్యాలయంలో ఏం జరుగుతుందో ఒక్కసారి తనిఖీలు జరిపి వారి మీద చర్యలు తీసుకుంటే గానీ ఇక్కడి పరిస్థితి బాగు పడదని రైతులు వాపోతున్నారు. నిత్యం రైతు సంక్షేమం ప్రజా సంక్షేమం అంటూ కొత్త కొత్త పథకాలను ప్రభుత్వం అందుబాటులో తీసుకొస్తుంటే ఉద్యోగులు మాత్రం వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజా ప్రతినిధులకు కావాల్సినంత చెడ్డపేరు తీసుకొస్తున్నారు. ఈ పరిస్థితి ఎప్పటికి మారుతుందో ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచిచూడాల్సిందే..

# హొలహర్వి మండల తహశీల్దార్ సస్పెండ్

**తహశీల్దార్ మల్లికార్జున స్వామిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్..**
**హొలహర్వి మండలం నిట్రవట్టి గ్రామంలో నకిలీ పాసుబుక్‌లు చేసిన తహశీల్దార్..**
**ప్రస్తుతం కౌతాళం తహశీల్దార్ గా విధులు నిర్వహణ..**
**గత నెలలో సిఐడి విచారణలో బయటపడిన నిజాలు..**


**తహశీల్దార్ మల్లికార్జున స్వామి**

**ఆలూరు,హొలహర్వి, మేజర్ న్యూస్ :** హొలహర్వి మండల తహశీల్దార్ గా పనిచేసి నకిలీ పాసుబుక్‌లు అన్నదమ్ముల మధ్య భూ తగాదాలో ఒకరికే పాసుబుక్కులు చేసిన కేసులో నిందితుడిగా ఉన్న తహశీల్దార్ మల్లికార్జున స్వామిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆదేశాల మేరకు గత నెలలో హొలహర్విలో సీఐడీ అధికారులు కూడా తహశీల్దార్ పై విచారణ జరిపారని ఇదే కేసులోనే కాక మల్లికార్జున స్వామి ఎక్కడ పని చేసిన అక్కడ అక్రమ సంపాదనకు అలవాటు పడేవారని ఆయన పని చేసిన ప్రతిచోట ఏదో ఒక భూ తగాదాలో మెమో లు తీసుకున్నారని రెవెన్యూ వర్గాలు తెలిపాయి.ప్రస్తుతం కౌతాళం తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు తెలిసింది.అయితే జిల్లాలో ఇలా ఆన్ లైన్,అడంగల్ మార్పులు చేస్తూ గతంలో ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో భూములు లేకున్నా నకిలీ పాసుపుస్తకాలు ఇచ్చి ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసినందుకు నాటి తహశీల్దార్ హుసేన్ సాహెబ్ ను కూడా ప్రభుత్వం సస్పెండ్ చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఇలా తహశీల్దార్ లు దళారులు ఇచ్చే డబ్బులకు ఆశపడి ఏ ఫైల్ పైనా అయినా డబ్బుల కట్ట పెడితే సంత కాలు చేసిన రెవెన్యూ అధికారులు గతంలో చాలా మంది ఉన్నారు.వారి నుండి చూసి అయినా ప్రస్తుత అధికారులు గుణపాఠం తెచ్చుకోవాలి.

# రిజిస్టర్‌లో ఒకరి పేరు.. ఆన్లైన్లో మరొకరి పేరు..

**రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు ఇచ్చిన పట్టించు కొని అధికారులు..**
**వెలవల బోయిన రెవెన్యూ సదస్సు..**

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలోని శెట్టి వీడు గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సులో తాసిల్దార్ రవికుమార్‌కు గ్రామానికి చెందిన సర్వే నంబర్ 277 లో ఐదు సెంట్లను 2018 నల్లంశెట్టి లక్ష్మీనారాయణ అల్లమ్మ గారి మస్తాన్తో రిజిస్టర్ చేర్కో చేసుకోవడం జరిగింది. 2019లో గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఆన్లైన్లో ఎక్కించుకోవడం జరిగిందని తనకు న్యాయం చేయాలని ఈ సదస్సులో నల్లంచెట్టి సురేంద్రనాథ్ తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన, సదరు సర్వేనెంబర్ కోర్టులో ఉంది తామేం చేయలేము అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సురేంద్రనాథ్ వాపోయారు. రెవెన్యూ సదస్సులో సమస్యలు పరిష్కారం చేస్తుందని ప్రభుత్వం సదస్సులు ఏర్పాటు చేస్తే అధికారులు అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నారని బాధితులు వాపోయారు. పరిష్కారం చూపని సదస్సులు ఎందుకని వారు ప్రశ్నించారు. ఇదే సర్వే నంబర్ లో 23 సెంట్లు పొలం ఉంటే ఓ వ్యక్తి 56 సెంట్లుగా ఆన్లైన్లో ఎక్కించుకున్నారని ఈ స్థలాన్ని ఇండ్లకు కొనుగోలు చేయడం జరిగిందని బాధితులు ఫిర్యాదు చేసిన చేయలేం కోర్టుకెళ్లాడు వెళ్ళమని చెప్పడం ఎంతవరకు సబబు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూతిరిగిన ఫలితం లేకపోవడంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి గ్రామాల్లోకి వచ్చిన సమస్యలు పరిష్కరించకుండా ఉండారని సురేంద్రనాథ్ మరికొంత మంది వాపోయారు.రెవెన్యూసదస్సులువెలవెలపోవడం కొసమెరుపు..



**రెవెన్యూ సదస్సులో అధికారులే దర్శనమిస్తున్న వైనం**

# శ్రీ భ్రమరాంభ మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**

కొలిమిగుండ్ల మండలం బందార్లపల్లె సమీపంలో గల నేల బెలుం శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు మంగళవారంనాడు ఆలయ అభివృద్ధి కొరకు కొలిమిగుండ్ల మండలం మదనంతపురం గ్రామ వాస్తవ్యులు కాంచన హాస్పిటల్ నిర్వాహకులు కాంచాని పుల్లారెడ్డి ఆలయ పూజారి రవి సమక్షంలో ఆలయ వేద పండితలకు వెండి వస్తువులను విరాళం అందజేశారు. ఆలయ నిత్యాన్నదాన ఆలయ అర్చకులు దాతలను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# చిట్యాల రెవెన్యూ సదస్సులో 11 అర్జీలు




**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 11 రెవెన్యూ సమస్యల అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ బి.చంద్రశేఖర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి ఏ.నూకరాజు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 11 రెవెన్యూ సమస్యలను వీలైనంత త్వరగానే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు నాగరత్నమ్మ,మద్దిలేటి,అయ్యన్న,ఆ గ్రామ నాయకులు ప్రకాష్‌గౌడు,సచివాలయ సిబ్బంది,హెల్త్ సిబ్బంది,కొయిలకోండ చిట్యాల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యంతో రోగాలకు ఉపశమనం



**ఉచిత వైద్యశిభిరంలో మాట్లాడుతున్న జిల్లా ఆరోగ్యభారతి**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** రోగులకు శాశ్విత ఉపశమనం జరగాలంటే ఆయుర్వేద వైద్యం ఎంతో అవసరం అని ప్రముఖ ఆయుర్వేదవైద్యులు డాక్టర్ సరేష్కుమార్, ఆరోగ్యభారతి ప్రాంతీయ కార్యదర్శి డాక్టర్ ఎండీవీఎస్ రామశర్మ, జిల్లా కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, అన్నారు. హెచ్ కైరవాడి నందు ఆరోగ్యభారతి కర్నూలు శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ను ఏర్పాటుచేశారు. ఈ వైద్యశిబిరం నుందు 250 మంది మహిళలకు, 160 మంది పురుషులకు 60 మంది చిన్నపిల్లలు వైద్యచికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు ఆయుర్వేదం యెక్క గొప్పతనంను వివరించారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరరెడ్డి, జగదీష్, సత్యనారాయణ గుప్త. శ్రీనివాసరెడ్డి. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ మండలంలో యమ్ ఎస్ ఏం ఈ సర్వే కార్యక్రమం


**ఎంపీడీవో మహబూబ్ ఖాన్**

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయం తరపున మండలంలోని అన్ని గ్రామాల్లో యమ్ యస్ యమ్ ఈ సర్వే ఆయా సచివాలయాల సిబ్బంది కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ సర్వేను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సర్వేలో భాగంగా ప్రతి గ్రామాలలో అన్ని రకాల వ్యాపారస్తుల, దుకాణాలను గుర్తించి వారి వివరాలన్నీ ప్రభుత్వం ఇచ్చిన యాఫ్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఇప్పటివరకు 116 నిర్వహించడం జరిగిందన్నారు. జనవరి 15 తేదీ లోపు ఈ సర్వేను పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు.

# ఆర్థిక శాఖ మంత్రి ను కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


**పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం**

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవను మంగళవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ,ఆమె సోదరుడు తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాతి రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి అయ్యాక నంద్యాలకు మొట్టమొదటిసారిగా వచ్చిన సందర్భంగా ఆయనను ఆర్‌ఎంపీ అతిథి గృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మంత్రిపయ్యావుల కేశవ్. తో ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి గురించి ,సమస్యల గురించి ఎమ్మెల్యే అఖిలప్రియచర్చించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నంద్యాల జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్ట విరుద్ధం- ఎంపీడీఓ గోపీకృష్ణ



**మాట్లాడుతున్న ఎంపీడీఓ గోపీకృష్ణ**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో కిశోరి వికాసం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నిర్మల, పావణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి గోపీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని అన్నారు. ఇక్కడికి శిక్షణకు వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగకుండా ప్రజలను చైతన్యపరచాలని అన్నారు. బాలికల సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన ఆహారం, ఋతుక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ గంగాధర్, ఏపీఎం అంబమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ భ్రమరాంబా, వెలుగు సిసిలు గాంధీ, జయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కార వేదికే అదాలత్

- ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తులు స్వీకరిస్తాం
- లైన్‌షిఫ్టింగ్ ఖర్చులు భరిస్తాం
- ఏపిఎస్‌పిడిసిఎల్ ఛైర్‌పర్సన్


దరఖాస్తులను స్వీకరిస్తున్న ఛైర్‌పర్సన్

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యలను విచారించి పరిష్కార వేదికే ఆదాలత్ ఏపిఎస్ పిడిసిఎల్ ఛైర్ పర్సన్, రిటైర్డు జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మంగళవారం ప్రత్యేక విద్యుత్ అవగాహన సదస్సు, ఆదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 33/11కెవి విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చేసేందుకు ఖర్చు భరిస్తామన్నారు. వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి విద్యుత్ వినియోగదారులకు విచారించి ఆయా సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మీటర్‌కు సంబంధించిన సమస్యలను, లైన్ షిఫ్టింగ్, సమస్యలున్న మీటర్లను కూడ పరిష్కరిస్తామన్నారు. ఈ లోక్ ఆదాలత్ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన వారు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పంపిస్తే స్వీకరిస్తామన్నారు. వాటిపై విచారణ చేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఆరు మంది దరఖాస్తులు అందించారు. వాటిని విచారించి పరిష్కరిస్తామన్నారు. మంత్రాలయం రాఘవేంద్ర నగర్, పాత టౌన్‌లో లోఓల్టేజీ సమస్య ఉందని, ఆయన దృష్టికి తీసుకొని రాగా, ఎఈతో విచారించి పరిష్కరించేవిధంగా కృషి చేస్తామన్నారు. చట్నేపల్లి గ్రామస్థులు తమకు విద్యుత్ ఇవ్వలేదని, తమకు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామంలో 33/11కెవి విద్యుత్ 11 లైన్ గ్రామంలోని ఇండ్ల మధ్యలో వెళ్లిందని, తమకు ప్రమాదకరంగా ఉందని సీపీఎం నాయకులు జయరాజు వినతిపత్రం అందజేశారు. అందుకు ఆ సమస్యను కూడ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ విజయరామరాజు, ఏడిఏ వేదస్వరూప్, నాగభూషణం, ఏడి జేసన్న, ఎఈలు గోవిందు, వీరేష్, గురుమూర్తి, నాగేంద్ర, ప్రసన్న, ఆంజనేయులు, దావీదు, నరసన్న, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** అల్పపీడనం పట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ నెల 11, 12వతేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలోజిల్లా యంత్రాగాన్ని సంసిద్ధం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్(08518-277305)ను ఏర్పాటు చేశామన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వర్షాల నేపథయలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, వీలైతే వరి, పొగాకు పంటలు సాగు చేసిన రైతులు పంట కోతలను వాయిదా వేసుకోవాలన్నారు.

## డీఈను కలిసిన పీఆర్‌టీయూ నాయకులు


డీఈవోను సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్:** పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నూతనంగా ఎన్నికైన ఎన్‌వి.కృష్ణారెడ్డి, ఎం.ధనుంజయలు మంగళవారం డీఈవో శామ్యూల్‌పాల్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఈవో వారికి అభినందనలు తెలిపారు. పలు సమస్యలను డీఈవో దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం డీఈవోను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు బాబురావు, శ్రీనివాసరెడ్డి, రాజు పాల్గొన్నారు.

## జిల్లా ఇంఛార్జీ మంత్రికి స్వాగతం పలికిన మంత్రి బి.సి


ఇంచార్జి మంత్రికి స్వాగతం పలుకుతున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** నంద్యాల జిల్లా ఇంచార్జ్ మంత్రిగా తొలిసారి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశక్ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపకుడు శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలతో వారు భేటీ అయ్యారు. నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సహచర జిల్లా మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


ఎన్.టి.ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రులు


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

## ఘనంగా మానవహక్కుల దినోత్సవం

కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్: నగరంలోని న్యాయ సేవా సదన్‌లో మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రపంచంలో పౌర, రాజకీయ, హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒప్పందంపై అవగాహన కల్పించడానికి 1948 నుంచి ఏటా డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. అనంతరం మానవ హక్కుల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్‌అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకటహరినాథ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్,డీసీపీవో శారద, ఎస్‌జీవో రాయపాటి శ్రీనివాసులు, పోలీసు అధికారులు, ప్యానల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

### మురుగు కాలువలో

## పసికందు


మృతి చెందిన శిశువు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని గడ్డ వీధిలో పసికందును మురుగు కాలువలో పడవేసిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. నవమాసాలు మోసిన కన్నతల్లి కర్కశంతో సభ్యసమాజం తలదించుకునేలా అప్పుడే పుట్టిన బిడ్డను మురుగు కాలువలో పడవేసిన సంఘటన పలువురిని కలచివేసింది. అప్పుడే పుట్టిన పసికందును మానవత్వం లేకుండానే కాలువలో పడవేసి నిండు ప్రాణాన్ని తీసింది. ఈ సంఘటనపై కోవెలకుంట్ల ఎస్సై మల్లికార్జునరెడ్డి కేసు నమోదు చేశారు. వివరాలను సేకరిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



సదస్సులో అధికారులతో వాగ్వివాదం, సర్దిచెబుతున్న పోలీసులు

# ఇదెక్కడి న్యాయ ధర్మం...

- మా గ్రామంలో ఇతరులకు ఎలా పట్టాలిస్తారు
- వైకాపా వాళ్లు భయపెట్టే.. మా భూములు బీడు చేశారు...
- మాజీ మంత్రి బుగ్గన బంధువులైన వశిష్ట క్రస్టర్స్ ఫ్యాక్టరీ వారు మా భూములను ఆక్రమించారు
- మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయండి
- బాధితురాలి భర్త రామచంద్రుడు ఆవేదన

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ఇదెక్కడి న్యాయధర్మం.. మా గ్రామంలో ఇతరులకు ఏ విధంగా పట్టాలిస్తారు. మాజీ మంత్రి బుగ్గన బంధువులకు చెందిన వశిష్టక్రస్టర్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం మా పొలాలకు దారివ్వకుండా, ఏకంగా మా భూములనే ఆక్రమించుకోవడం దారుణమని పోతుదొడ్డి గ్రామానికి చెందిన బాధితురాలు పోలెం రమాదేవి భర్త పోలెం రామచంద్రుడు వాపోయాడు. మంగళవారం పోతదొడ్డి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో బాదితుడు రామచంద్రుడు మాట్లాడుతూ పోతుదొడ్డి గ్రామంలో దాదాపు 30 సంవత్సరాలుగా నా భార్య పోలెం రమాదేవికి చెందిన సర్వే నెంబర్ 120లో 4.50 ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నాం. అయితే గత వైకాపా ప్రభుత్వంలో మాజీ మంత్రి బుగ్గన బంధువులు వశిష్ట క్రస్టర్స్ ఫ్యాక్టరీ వారు మాత్రం మా పొలాలకు దారులు ఇవ్వకుండా, మా పొలాలను మాకు తెలియకుండా ఆక్రమించుకోవడంతో దారిలేక మిగిలిన భూములన్నీ బీడు భూములుగా మిగిలిపోయాయి. అలాగే భూములకు సంబందించి సర్వే చేసిన మ్యాప్‌లను సదరు అధికారులను అడిగితే మేము మందు తాగి చచ్చిపోతాము, వైకాపా వాళ్లు చేసినారు అని అంటున్నారన్నారు. మ్యాప్ కోసం తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా మాపై కనికరం చూపలేదన్నారు. గతంలో తహశీల్దార్ కార్యాలయంలోని అధికారులు వైకాపా వాళ్లు చెప్తే చేస్తాం, టిడిపి వాళ్ళు చేప్తే చేయమంటూ చెప్పడం దారుణమన్నారు. అదేవిధంగా సర్వే నెంబర్ 120లో మా గ్రామానికి చెందిన సంబందంలేని ప్యాపిలికి చెందిన రవికుమార్ అనే వ్యక్తికి రెండు ఎకరాలు, మాన్‌దొడ్డి గ్రామానికి చెందిన వెంకటేశ్వరి అనే మహిళకు సైతం 1.90ఎకరాలు అధికారులు ఎలా పట్టాలిస్తారని ఆయన అధికారులను నిలదీశారు. రైతులమనే కనికరం లేకుండా ఈ విధంగా వేధించడం ఆనాడు మంత్రి స్థాయిలో ఉన్న బుగ్గనకు ఎంతవరకు సమంజసమని బాదితుడు రామచంద్రుడు ఆరోపించారు. పేదల భూములను ఆక్రమించుకొని బంధువులకు, కుటుంబ సభ్యులకు ఇస్తారా ఇదేక్కడి న్యాయం, పేదలంటే పెద్దలకు అంత నిర్లక్ష్యమా అని మండిపడ్డారు. కావున నియోజకవర్గ ఎమ్మెల్యే, మండల తహశిల్దార్‌లు మాపై దయ ఉంచి మా భూములను మాకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. రసాభసాగా మారిన రెవెన్యూ సదస్సులో పోలీసులు జోక్యం చేసుకోవడంతో కాస్త సద్దుమణిగింది. అనంతరం రైతు రామచంద్రుడు తహశిల్దార్ భారతికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సునీతభాయి, విఆర్ఓ సుదర్శన్, గ్రామ నాయకులు పుల్లారెడ్డి, కదిరప్ప, నారాయణ, రవి, వరాలయ్య, సుంకప్ప, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.


తమకు న్యాయం చేయాలని కోరుతున్న బాదితుడు పోలెం రామచంద్రుడు


తహశిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితుడు